ప్రజాశక్తి
బుధవారం 12 ఏప్రిల్ 2023
5
శ్రీ సత్యసాయి

బడుగుల ఆశాజ్యోతి పూలే

జయంతి వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

పూలేకు నివాళి అర్పిస్తున్న జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిజ్యోతిరావు పూలే అని అధికారులు ప్రజాప్రతినిధులు తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను స్పందన హాల్లో నిర్వహించారు. పూలే చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సమస్యలను ఎదుర్కొని, వాటిని ప్రశ్నించారన్నారు. అణగారిన సామాజిక వర్గాల విద్యావ్యాప్తికి పాఠశాలలు ప్రారంభించిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. స్త్రీలకు విద్య నేర్పించడం, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించడం వంటి ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు, వివక్షకు గురైన బడుగు, బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యం కల్పించి వారిని ముందుకు నడిపిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, బీసీ సంక్షేమ అధికారి, నిర్మలాజ్యోతి, సోషల్ వెల్ఫేర్ డిడి శివ రంగ ప్రసాద్, ఆర్డీవో భాగ్యరేఖ, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ ఓబుల పతి, వైస్‌ఛైర్మన్ తిప్పన్న, పూడా ఛైర్మన్ లక్ష్మినరసమ్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎ.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఖరారు

- 17న నార్పలకు రాక
- విద్యార్థులకు వసతిదీవెన నగదు బదిలీ
- బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-నార్పల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా పర్యటన ఖరారు అయ్యింది. ఈ నెల 17వ తేదీన ఆయన నార్పలకు రానున్నారు. నార్పలలో నిర్వహించ బహిరంగ సభ వేదిక నుంచి విద్యార్థుల వసతిదీవెన నగదును వారి ఖాతాల్లోకి బదిలీ చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను కలెక్టర్ ఎమ్.గౌతమి ఆధ్వర్యంలో మంగళవారం నాడు పరిశీలించారు. ఎమ్మెల్సీ తలశిల రఘురాం, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అనంతపురం ఆర్డీవో మధుసూదన్, ప్రభుత్వ విద్యాసలహాదారుడు ఆలూరు సాంబశివా రెడ్డి, అడిషినల్ ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ ప్రసాద్ రెడ్డితో కలిసి హెలీప్యాడ్, బహిరంగ సభ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు వారం రోజులు కూడా గడువు లేనందున యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున వచ్చే వాహనాలకు పార్కింగ్ సౌకర్యం, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సభ నిర్వహించుకునేందుకు అనువైన విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పైలా నరసింహాయ్య, వైసీపీ సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ నిట్టూరు రఘునాథరెడ్డి, జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరరావు, తహశీల్దార్ నారాయణస్వామి, ఎంపీడీవో దివాకర్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో సమీక్ష

అనంతపురం కలెక్టరేట్ : ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అనంతపురం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్సులో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులతో ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అందరూ సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, డీఆర్వో గాయత్రీ దేవి, అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, ఆర్డీవో మధుసూదన్, ఆర్‌అండ్‌బి ఎస్ఈ ఓబుల్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ విశ్వమోహన్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, డీటీసీ శివరామప్రసాద్ పాల్గొన్నారు.

నార్పలలో సభా స్థలి ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రఘురాం, కలెక్టర్ గౌతమి

ముస్లిం సోదరులకు విందు వడ్డిస్తున్న కందికుంట

ప్రేమానురాగాలకు ప్రతీక రంజాన్

కదిరి టౌన్ : ప్రేమ అనురాగాలకు ప్రతీక రంజాన్ అనిటిడిపి నియోజవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. రంజాన్ మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు కదిరి పట్టణంలోని వలిసాబ్ రోడ్‌లో కందికుంట అధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి కందికుంట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా కందికుంట మాట్లాడుతూ రంజాన్ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా సముల్లా, మౌలానా ఫయాజ్, మౌలానా శన్వస్, తెలుగు యువత హిందూపూర్ పార్లమెంటు అధ్యక్షులు బాబ్జాన్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్ ముస్తఫా, మాజీ కౌన్సిలర్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ :రంజాన్ మాసం సందర్భంగా తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ సోదరులు పట్టణంలోని షాదీ మహల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో టిడిపి జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మహమ్మద్ గౌస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులతో కలిసి (ఇఫ్తార్ లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా ప్రమోద్‌కుమార్

హిందూపురం : హిందూపురం మున్సిపల్ కమిషనర్‌గా ప్రమోద్ కుమార్‌ను నియమిస్తు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పని చేసిన కమిషనర్ గత వారం బదలీ కావడంతో పురపాలక సంఘంలో ఎసిపిగా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ కుమార్‌కు పూర్తి అదనపు భాధ్యతలు అప్పగిస్తు పురపాలక శాఖ అధికారులు సోమవారం ఉత్తర్వులు ఇచ్చారు. అయితే ఒక్క రాత్రిలోనే పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎంఎ అండ్ యూడిలో డిపిఎంగా విధులు నిర్వహించి కమిషనర్ బాధ్యతలు తీసుకోడానికి ఎదురు చూస్తున్న ప్రమోద్ కుమార్‌ను హిందూపురం పురపాలక సంఘ కమిషనర్‌గా నియమించారు.

సమస్యలను ఆలకిస్తూ..

- తాడిపత్రి నియోజకవర్గంలో మొదలైన యువగళం పాదయాత్ర
- భారీగా తరలొచ్చిన టిడిపి శ్రేణులు
- అడుగడుగునా లోకేష్‌కు ఘనస్వాగతం
- ఆద్యంతం కార్యకర్తలను ఉత్సాహపరిచిన జెసి.ప్రభాకర్‌రెడ్డి
- వివిధ వర్గాల వారితో లోకేష్ ముఖాముఖి

పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

సమస్యలను వింటూ.. వారి వినతులను స్వీకరిస్తూ.. భవిష్యత్తుపై భరోసాను ఇస్తూ నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగింది. అనంతపురం జిల్లాలో జరుగుతున్న లోకేష్ యువగళం పాదయాత్ర మంగళవారం 67వ రోజుకు చేరుకుంది. శింగనమల నియోజకవర్గం నుంచి తాడిపత్రి నియోజకవర్గంలోకి యాత్ర ప్రవేశించింది. పెద్దపప్పూరు మండల పరిధిలోని సింగన్నగుట్టపల్లి గ్రామం నుంచి మొదలైన యాత్ర చాగల్లు, తబ్జులు, పెద్దపప్పూరు, చిన్నపప్పూరు, గార్లదిన్నె, పసులూరు గ్రామాల మీదుగా కొనసాగింది. పసులూరులో రాత్రికి బస చేశారు. చాగల్లు వద్ద భూ నిర్వాసితులు, బెస్త కులస్తులతో సమావేశం అయ్యారు. పెద్దపప్పూరులో దూదేకులు, బుడగ జంగాలు, చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించారు. తాడిపత్రి నియోజకవర్గంలోని యాత్ర చేరుకోగానే టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికారు. రోడ్డుకు ఇరువైపులా పసుపు జెండాలు బెలూన్లతో అలంకరించారు. మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్‌రెడ్డి, ఆయన తనయుడు జెసి.అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో లోకేష్‌కు అడుగడుగునా ఘనస్వాగతం పలికారు.

సమస్యలు వింటూ... వినతిపత్రాలు స్వీకరిస్తూ...

పెద్దపప్పూరు మండలంలో లోకేష్ పాదయాత్ర వివిధ వర్గాల వారితో సమావేశం అయ్యి, వారి సమస్యలను వింటూ, వినతిపత్రాలు స్వీకరిస్తూ సాగింది. సింగన్నగుట్టపల్లి గ్రామంలో చాగల్లు ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన వారు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ రాలేదని, టిడిపి హయాంలో నిర్మించుకున్న ఇళ్లకు కూడా బిల్లులు ఇవ్వడం లేదని తమకు న్యాయం చేయాలని లోకేష్‌ను కోరారు. చాగల్లు ప్రాజెక్టు వద్ద చేపలు పట్టే బెస్తకులస్తులు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. 2010 సంవత్సరం నుంచి చాగల్లు ప్రాజెక్టులో చేపలు పట్టుకుని జీవన సాగిస్తుండే వాళ్లమని, వైసిపి ప్రభుత్వం వచ్చాక జీవో నెంబర్ 217ను తీసుకొచ్చి రిజర్వాయర్‌లో చేపలు పట్టుకునేందుకు వీల్లేకుండా చేశారన్నారు. జీవోను తొలగించి తమకు న్యాయం చేయాలని కోరారు. పెద్దపప్పూరు గ్రామ శివారులో దూదేకుల కులస్తులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా దూదేకుల కులస్తులు మాట్లాడుతూ తమ కులానికి సంబంధించి విద్యార్థులకు టీసీల్లో హిందూ దూదేకులు అని రాస్తున్నారని, దీనిని సవరించి ముస్లిం దూదేకులు అని రాసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలా చేయడం వల్ల ముస్లిములకు వర్తించే పథకాలూ తమకు వర్తిస్తాయని చెప్పారు. చట్టసభల్లో కూడా దూదేకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. పెద్దపప్పూరు రామకోటి కాలనీలో బుడుగజంగాలతో ముఖాముఖి నిర్వహించారు. చేనేత కార్మికులతోనూ సమావేశం అయ్యారు. టిడిపి అధికారంలోకి రాగానే యువగళం పాదయాత్రలో తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలూ ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో టిడిపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని భవిష్యత్తు మనదే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జెసి.ప్రభాకర్‌రెడ్డి, జెసి.అస్మిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, టిడిపి పెద్దపప్పూరు మండల నాయకులు రామకష్టారెడ్డి, భాస్కర్ రెడ్డి, లోక్‌నాథ్, టిడిపి కన్వీనర్ రఘునాథ్ రెడ్డి, మైనార్టీ నాయకులు షెక్షావలి, భాస్కర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి శ్రేణులకు అభివాదం చేస్తున్న నారా లోకేష్, జెసి.అస్మిత్‌రెడ్డి

లోకేష్‌కు ఘన స్వాగతం

లోకేష్‌కు అడుగడుగునా టిడిపి శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. మాజీ ఎంపీ జెసి.దివాకర్‌రెడ్డి తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జెసి.అస్మిత్ రెడ్డి పిలుపుమేరకు వేలాదిగా టిడిపి శ్రేణులు తరలొచ్చి లోకేష్‌కు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. యాత్ర సందర్భంగా టిడిపి కార్యకర్తలను మరింత ఉత్సాహపరిచేందుకు మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్ రెడ్డి ఓపెన్ టాప్ జీపుపై ఎక్కి డాన్స్ చేస్తూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో సీడాఫ్, డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం చేపట్టిందని జాబ్ కోఆర్డినేటర్ రామాంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రిటైల్ విభాగం కంప్యూటర్ బేసిక్, కమ్యూనికేషన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్‌పై మూడు నెలలు అనంతపురంలో ఉచితంగా శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. బాలురు బాలికలకు విడివిడిగా హాస్టల్ వసతి, ఉచిత భోజనం ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం ప్రముఖ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. 18 నుంచి 26 సంవత్సరాల వయస్సు ఉండాలని, ఏదైనా డిగ్రీ పాస్ అయిన సర్టిఫికెట్, కులం ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, రేషన్ కార్డు, వ్యక్తిగత బ్యాంక్ పాస్ పుస్తకం, పాస్ పోర్ట్ సైజ్ 5 ఫోటోలు తీసుకురావాలని చెప్పారు. తల్లి మహిళా సంఘం సభ్యురాలై ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు 9640899337 ను సంప్రదించవచ్చన్నారు.

సాయికళ్యాణి అరెస్టు హేయం: టిడిపి

పుట్టపర్తి రూరల్ : తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూన్నామని తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ అన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక మహిళ పట్ల ఇంత దారుణంగా వ్యవహరించి పోలీసు వ్యవస్థకే కళంకం తెచ్చారన్నారు. వైసీపీ నేతల మెప్పు కోసం తప్పుడు కేసులు బనాయిస్తూ, మహిళలని చూడకుండా వేధిస్తున్న ప్రతీ ఒక్కరూ చట్టం ముందు నిలబడే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ డ్వాక్రా సాధికార రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి, పెనుకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు లీలావతి, నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధి బేబీ, పెనుకొండ పట్టణ

ఆర్డీటీ చేయూత

ఓబుల దేవర చెరువు: పేద ప్రజలకు ఆర్డీటీ ఎంతో చేయూతను అందిస్తోంని ఆర్డీటీ డైరక్టర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారుఉ. మండల పరిధిలోని ఇనగలూరు ఎస్సీ కాలనీలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్మించిన 18 నూతన గృహాలను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎటిల్ సుదర్శన్ రెడ్డి, ఇంజనీర్ రమేష్, సిఒలు సురేష్, ఆనంద్, లబ్ధిదారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎండియు ఆపరేటర్లకు వాహనమిత్ర పథకం

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

చౌక దుకాణాల ద్వారా ఇంటింటికి నిత్యావసర వస్తువులు అందించే ఎండియు ఆపరేటర్లకు వాహన మిత్ర పథకం వర్తించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి వంశీకృష్ణ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆపరేటర్ల ఆవేదనను గుర్తించి ప్రభుత్వం ఆ వాహనాలకు కూడా వాహన మిత్ర పథకం వర్తింపజేసిందన్నారు. ప్రతి ఆపరేటర్ ఎండియు వాహనం బీమాకు సంబంధించి వారి బ్యాంకు ఖాతా నుంచి 9500 రూపాయలు మినహాయించుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఆపరేటర్ కు ఏడాదికి 10 వేలు చొప్పున మంజూరు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. దీని ప్రకారం జిల్లాకు 35,56,310 రూపాయలు జాయింట్ కలెక్టర్ ఖాతాకు జమ అయిందన్నారు. వారం లోపల ఎండియు ఆపరేటర్ల ఖాతాలో రూ. 10 వేలు జమ చేస్తామన్నారు.

పెడపల్లి కాజ్వే నిర్మాణంతో రైతులకు ఊరట

పుట్టపర్తి రూరల్: పర్యావరణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పెడపల్లి -గంగంపల్లి ప్రధాన రహదారిలో చిత్రావతి నదిపై ఆర్డీటీ చేపట్టిన కాజ్వే పెడపల్లి రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడు తోంది. ఒకసారి చిత్రపతి నది ప్రవహిస్తే సంవత్సరం కాలం పాటు నీటి నిల్వ ఉండే విధంగా చిత్రావతి నదిపై దీనిని నిర్మించారు. రహదారితో పాటు కాజ్వే నిర్మాణం 2011 లో చేపట్టారు. పెడపల్లి నుండి గంగంపల్లి, గంగిరెడ్డిపల్లి, కొండకమర్లకు ఈ దారి వెంబడి వెళతారు. చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తే ఇటు వెళ్లడానికి వీలు లేకుండా ఉండేది. ప్రజల అవసరాల దృష్ట్యా అప్పటి పెడపల్లి సర్పంచి చిత్తరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో 2 లక్షల కాంట్రిబ్యూషన్ కట్టగా 90 శాతం నిధులు ఆర్డీటీ సమకూర్చి ఈ కాజ్వే నిర్మాణాన్ని రూ. 40 లక్షలు వెచ్చించి పూర్తి చేసింది. దీనివలన ప్రత్యక్షంగా సుబ్బరాయన పల్లి , పెడపల్లి గ్రామ రైతులకు ఎంతో ఊరట లభిస్తోంది. చెరువును తలపించే విధంగా అపార జల సంపద ఇక్కడ ఉంది. దీంతో ఎంతో మంది రైతులకు ఉపయోగకరంగా ఉంది. నేటికీ చిత్రపతి నది నీరు దిగవకు పారుతున్న దృష్ట్యా ఈ కాజ్వే జలకళ సంతరించుకుంది. పెడపల్లి సమీపంలోనే ఈ కాజ్వే దిగువ బాగన మరొకటి కాజ్వే నిర్మించాలని అప్పటి సర్పంచి చిత్తరంజన్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేకు, ఆర్డీటీకి దరఖాస్తు చేయగా ఇరిగేషన్ జెఇ జమున భాయి స్థలాన్ని పరిశీలించి కొలతలు వేసి వెళ్లడం జరిగిందని నేటికీ దానికి అనుమతులు మంజూరు కాలేదని ఆయన తెలిపారు. చిత్రావతి నదిపై ఆకాజ్వే నిర్మాణం జరిగితే దాదాపు కిలోమీటరు మేర నీరు నిల్వ ఉంచడానికి వీలవుతుందని దాంతో చుట్టుపక్కల గ్రామాల్లో సాగు, తాగునీటి కొరత తీరుతుందని తెలిపారు. ఉదయం సాయంత్రం వేళల్లో గ్రామస్తులు ఈ చెక్‌డ్యాం నీటి వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరుతుంటారు. ముందు చూపుతో ఆర్డీటీ చేపట్టిన ఈ కార్యక్రమం వలన ఎంతో మంది రైతులకు ఉపయోగకరంగా ఉంది. నదీ పరివాహక ప్రాంతంలో బోరు బావులలో నీరు పుష్కలంగా లభించడమేకాక చిత్రావతి నది నుండి నీటి లభ్యత కొనసాగుతోంది. దీనివలన ఎంతో మంది రైతులకు ఉపయోగకరంగా ఉంది.

ఆర్ట్ మ్యూజియం ఏర్పాటు చేయాలి

విలేకరులతో మాట్లాడుతున్న గుత్తి కోట సంరక్షణ సమితి నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

మండల కేంద్రంలో ఆర్ట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై.రాజశేఖర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు పి.వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రజాపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ గుత్తిలోని మన్రోసత్రాన్ని అభివృద్ధి చేసి ఆర్ట్ మ్యూజియంగా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడెక్కడో లభించిన శిల్పాలు, పురాతన శాసనాలు భద్రపరిచి బావితరాలకు ఇవ్వాలన్నారు. అలాగే పెద్దవడుగురు, ప్యాపిలి, జొన్నగిరి వద్ద ఇప్పటికీ పంట పొలాల్లో పట్టించుకోకుండా వదిలేసిన పురాతన శిల్పాలు, గుత్తి కోట ప్రాగణంలో ఎన్నో పురాతన శిల్పాలను పట్టించుకోకపోవడంతో కాలగర్భంలో కలిసిపోతున్నాయన్నారు. వాటన్నిటినీ సేకరించి ఆర్ట్ మ్యూజియంలో భద్రపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి నాయకులు కోట గైడ్ రమేష్, ఉపాధ్యక్షుడు కాశీరావు, మహాలింగ, హాజీ మలన్ బాబా, సీతారాంరెడ్డి, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బాగేపల్లి సిపిఎం అభ్యర్థికి రైతుసంఘం మద్దతు

ప్రజాశక్తి- చిలమత్తూరు (బాగేపల్లి నుంచి)

సిపిఐ(ఎం) అభ్యర్థి గా పోటీ చేస్తున్న డాక్టర్ అనీల్ కుమార్‌కి ఆ ప్రాంతంలో అత్యధిక సభ్యత్వం ఉన్న హసిరు రైతు సంఘం తన మద్దతు తెలిపింది. ఈ మేరకు గుడిబండ తాలుకా కేంద్రంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం అభ్యర్థి డాక్టర్ అనీల్ కుమార్ హాజరు కాగా అభ్యర్థి నామినేషన్ కోసం రైతు సంఘం సభ్యులు చందాలు వేసి 6,770 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా హసిరు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హెచ్‌పి రామనాథ్ రెడ్డి మాట్లాడుతూ డిల్లీ కేంద్రంగా రైతు సమస్యలపై జరిగిన మహాఉద్యమంలో కమ్యునిస్టు పార్టీల నాయకత్వం చారిత్రక ఘట్టమని అన్నారు. రైతులకు అండగా ఉండే కమ్యునిస్టు పార్టీ అభ్యర్థిని హసిరు రైతు సంఘంగా బలపరుస్తున్నామని అన్నారు. అధికారంలో ఉన్నపుడు అనేక మంది రైతులకు భూములు పంచిన సిపిఐ(ఎం)కి, భూములను కబ్జాచేసి వందల కోట్ల రూపాయలకు అధిపతులు అయిన కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు చాలా వ్యత్యాసం ఉందని అన్నారు. అనేక మంది రైతు కుటుంబాలని ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత బాగేపల్లి క్షేత్రంలో సిపిఐ(ఎం)కు ఉందని రైతుల పక్షానే నిలబడి పోరాడే కమ్యునిస్టు పార్టీ అభ్యర్థికి రైతు సంఘాలన్నీ ఐక్యంగా మద్దతు ప్రకటిస్తున్నామనివెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) చిక్ బలాపుర్ జిల్లా కార్యదర్శి మునివెంకటప్ప, హసీరు రైతు సంఘం నాయకులు హెచ్ రామ్‌నాథ రెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, రవీంద్రరెడ్డి, బలరాములు, మహిళ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న నాయకులు

ఓ ఇంటి పైకప్పు మీద మృతిచెందిన కోతి

వానరాలు మృతి

మడకశిర రూరల్ : పట్టణ సరిహద్దులోని అటవీ ప్రాంతంలో ఎలాంటి ఆహారం, నీరు దొరకక పోవడంతో పట్టణంలోకి వచ్చి సంచరిస్తున్న కోతులు ఇక్కడ ఆహారం దొరకక ఆకలితో మృతిచెందుతున్నాయి. రోజులు ఐదు కోతుల వరకు మృతిచెందుతున్నాయి. ఎలాంటి ఆహారం దొరకకపోవటం, ఎండలు కూడా ఎక్కువ కావడంతో కోతులు మృతి చెందుతున్నాయి. మున్సిపాలిటీ పాలకులు, అధికారులు స్పందించి వానరాల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

నల్లచెరువు : ఆల్ఇండియా కిసాన్‌సభ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఎంకార్యాలయ ఆవరణంలో మంగళవారం ఎపి. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎపి. రైతు సంఘం జిల్లా కమిటీ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ ఆల్ ఇండియా కిసాన్ సభ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అన్ని మండలాల్లో రైతు సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రామకృష్ణ, రైతులు రాజు, రమణ, తిరుపాలు, దొడ్డెప్ప, శ్రీరాములు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి. వ్యవసాయ శాస్త్రవేత్త రవి కిషోర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త రవి కిషోర్ మాట్లాడుతూ మట్టినమూనాల సేకరణ గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట బ్రహ్మం, ఏఇఓ ఆనంద్‌నాయక్, జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఐసిడిఎస్ సిబ్బంది

పుట్టపర్తి రూరల్: శ్రీ సత్య సాయి జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అరుణ్ కుమార్‌ను శ్రీ సత్యసాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారిక అధికారిణి లక్ష్మీ కుమారి ఆధ్వర్యంలో సిబ్బంది నూతన కలెక్టర్ను మంగళవారం పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపరింటెండెంట్ ఉమామహేశ్వరరావు గ్రామీణ కలెక్టర్‌కు పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా గత కలెక్టర్ బసంత్ కుమార్‌కు వీడ్కోలు పలికారు నూతన కలెక్టర్ కు ఐసిడిఎస్ సిబ్బంది బసంత్ కుమార్ పరిచయం చేశారు.

సబ్ కలెక్టర్ దృష్టికి బంజారాల సమస్యలు

పెనుకొండ : జిల్లా బంజారాతండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజినాయక్ సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయన మంగళవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కె. కార్తీక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బంజారా తండాల్లో నెలకొన్న సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా నీరు, రోడ్లు, డ్రయినేజీలు తదితర సమస్యలను సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

విరివిగా ఉపాధి పనులు

ఆగలి : కూలీలు అడిగిన వెంటనే ఉపాధి పనులు కల్పించాలని ఎపిడి జయసింహ ఆదేశించారు. మండలంలోని ఉపాధి సిబ్బందితో ఆయన మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2023 -24 సంబంధించి తొమ్మిది కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉంటుందని ఇందులో ఏడు కోట్ల రూపాయలు ఉపాధి కూలీలకు రెండు కోట్ల రూపాయలు మెటీరియల్ కింద ఖర్చు చేయాలని చెప్పారు. ఇందుకు సంబంధించి 13 పంచాయతీలోని యాభై గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద పనిచేసే వారికి పనులు చూపించి వాటిని గుర్తించి ఎస్టిమేషన్ తయారు చేయాలని ఎపిడి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేంద్ర కుమార్, ఎపిఒ శివన్న, టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు కోఆప్షన్ నజీర్, సర్పంచులు ఎంపిటిసిలు తదతరులు హాజరయ్యారు.

విద్యార్థులకు పలకలు పంపిణీ

గోరంట్ల : పట్టణంలోని బోయవీధిలోని అంగడివాడీ కేంద్రం లో వైసిపి సీనియర్ నాయకుడు మైనారిటీ ఖాన్ బ్రదర్స్ ఆధ్వర్యం లో అంగడివాడి కేంద్రంలోని పిల్లలకు, కుక్కర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాన్ బ్రదర్స్, ఎంపీటీసీ శేఖర, వార్డ్ మెంబర్ సుభాహన్, మైనారిటీ నాగ్రుల్లా. ట్రాన్స్పోర్ట్ కొండాపురం బాబజాన్, మదీనా, బామౌళి, సత్తి తదితరులు పాల్గొన్నారు.

ముళ్లకంపల తొలగింపు

గోరంట్ల : మండలంలోని కొండాపురం పంచాయతీ చింతమాను పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళకంపలను జెసిబి వాహనంతో వైసిపి నాయకులు ఆధ్వర్యంలో తొలగించారు ముళల పొదలు తొలగించడంతో గ్రామానికి ప్రజలు వెళ్లడానికి సౌకర్యం ఏర్పడింది. దీంతో ఆ గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోవిందరెడ్డి, అశ్వర్థరెడ్డి, నాగార్జున రెడ్డి, శివ, ఉపేంద్ర, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

13న గడపగడపకూ మన ప్రభుత్వం

పుట్టపర్తి రూరల్: మండల పరిధిలోని వెంకట గారి పల్లిలో ఈ నెల 13న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఇందులో పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొననున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలెంటీర్లు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

ఒలింపియాడ్‌లో 'శాంతినికేతన్' విద్యార్థుల ప్రతిభ

పెనుకొండ : న్యూ ఢిల్లీ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో పట్టణంలోని శాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు బంగారుపతకాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థులు మహమ్మద్ అయాన్, సంజన, మధుశాలిని, బిందు, బాబా ఫకృద్దీన్, సంజన లు సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ న్యూ ఢిల్లీ సంస్థ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్స్ సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భగా విద్యార్థులను అభినందిస్తూ గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు చూపుతున్న ప్రతిభా విద్యార్థులు

బికెకి టికెట్ ఇచ్చే దమ్ముందా..? : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -పెనుకొండ

విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు గౌరవం తక్కుతుందని మాటలు మాట్లాడుతున్న లోకేష్ పెనుకొండ టికెట్ కమ్మ సవితమ్మకు కాదని బీసీ వర్గానికి చెందిన పార్థసారథికిచ్చే దమ్ముందా అని స్థానిక ఎమ్మెల్యే శంకరనారాయణ సవాల్ చేశారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్న మంగళవారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ ఆశయాలకు చంద్రబాబు చరమగీతం పాడారని అన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కురుబ సామాజిక వర్గానికి రెండు ఎమ్మెల్యే ఒక ఎంపీ టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒకటో రెండో సీట్లు ఇచ్చి తాము బీసీల పార్టీ అని గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. జిల్లాలో మిగిలిన నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించి పెనుకొండలో మాత్రం ఎందుకు బీసీ అభ్యర్థి బికె. పార్థసారథి పేరును ప్రకటించలేదని ఆయన ప్రశ్నించారు.

టికెట్ ఎవరికిస్తే నీకేంటి... : సవితమ్మ

ప్రజాశక్తి -పెనుకొండ

విలేకర్లతో మాట్లాడుతున్న సవితమ్మ

తెలుగుదేశం పార్టీలో టికెట్ ఎవరికీ ఇస్తే నీకేంటి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి సవితమ్మ స్థానిక ఎమ్మెల్యే శంకరనారాయణను ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎందుకో ఈ మధ్య తనను చూస్తుంటే వైసిపి నాయకులకు భయం పుట్టుకొస్తోందని అన్నారు. శంకరనారాయణ ధర్మవరం నుండి పెనుకొండకు టెంపర్‌వరి వీసా తీసుకుని వచ్చారన్నారు. తనది లోకల్ అని ఇక్కడే వ్యాపారాలు చేస్తున్నానని అన్నారు. 2024లో తెలుగుదేశం పార్టీ జెండాను పెనుకొండలో ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్ల వైసీపీలో జెండా మోసిన పార్టీ నాయకులు కార్యకర్తలను కాదని ధర్మవరం నుంచి వచ్చిన శంకరనారాయణ నుంచి డబ్బులు తీసుకుని వైసిపి టికెట్ ఇచ్చారని ఆరోపించారు.

సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం, పుట్టపర్తిలో కార్మికుల, నాయకుల నిరసన

పురపాలక సంఘంలో పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలనుఏ తీవ్రతరం చేస్తామని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జగదీష్ హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, కమిషనర్ కార్యాలయం ముందు ధార్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌ఛార్జి కమిషనర్ ఆనంద్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జగదీష్, సిఐటియు పట్టణ కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఆప్కాస్ వ్యవస్థ ద్వారా 60 ఏళ్ల నిండిన వారిని బలవంతంగా ఉద్యోగులను తొలగించారని వారి స్థానంలో వారి బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వకుండా అనేక మున్సిపాలిటీ కార్మికుల కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు గ్రాట్యూటీ కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంఘనాథ్, అంజినేయులు, ఆనంద్, రామచంద్రతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 15 నుంచి సమ్మె లోకి వెళతామని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఆ సంఘం కార్మిక నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత మూడు నెలల నుంచి తమకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు. తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఉగాది పండుగకు ఒక్కొక్కరికి 5 వేలు సర్దుబాటు చేస్తామని చెప్పిన అధికారులు ఆ హామీని నిలబెట్టుకోలేదన్నారు. మా సేవలను వినియోగించుకుంటున్నారే తప్ప మా సమస్య పరిష్కరించలేదన్నారు. ప్రస్తుతం పారిశుధ్య కార్మికులు కూడా వేదనాలు ఇవ్వనందున పనులు నిలిపివేశారన్నారు. 15వ తేదీ వరకు వేచి చూస్తామని లేని పక్షంలో తాము కూడా నీటి సరఫరా, డ్రైనేజీ, వీధిలైట్లు నిర్వహణ పనులు నిలిపివేసి సమ్మెబాట పడతామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ అకౌంటెంట్ హరికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాగార్జున, వెంకటేశు, నరసింహులు, గోవిందు, పెద్దన్న, రామయ్య, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'వైసిపితోనే ప్రజారంజక పాలన '

హిందూపురంలో కరపత్రాల పంపిణీలో ఎమ్మెల్సీ, తదితరులు

కదిరిలో పోస్టరు అతికిస్తున్న డాక్టర్ హరిప్రసాద్

హిందూపురం : వైసిపి ప్రభుత్వంతోనే ప్రజారంజక పాలన సాధ్యమని వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. మంగళవారం హిందూపురం పురపాలక సంఘంలో పలు వార్డుల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తు, ప్రజల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, 34వ వార్డు కౌన్సిలర్ మద్దెన జయప్ప, 7వ వార్డు కౌన్సిలర్ నాసీర బాను, ఇతర కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కదిరి మునిసిపాలిటీ 10 వ వార్డు కౌన్సిలర్ దిల్షాద్ ఉన్నీసా అధ్వర్యంలో గాంధీ నగర్‌లో జగనన్న నువ్వే మా నమ్మకం, మా భవిష్యత్తు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కె ఎస్ దిల్షాదున్నీసా, కదిరి పట్టణ అధ్యక్షులు కె ఎస్ బహవుద్దీన్, వైసిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, లింగాల లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అగ్రహారం, రాసింపల్లి గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీటీసీ హర్ష, నాయకులు హనుమంత రెడ్డి, కేశప్ప, రమణారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ముఖ్యమంత్రి జగనన్నను మరో మారు ఆశీర్వదించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు జగనన్న మా నమ్మకం కార్యక్రమాన్ని మంగళవారం కదిరి రూరల్ కుమ్మరవాండ్లపల్లి గ్రామ పంచాయతీలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆరు ప్రజలను కలిసి జగనన్న ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు బాహుద్దీన్, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, కదిరి రూరల్ వైస్ ఎంపిపి బత్తల ఆదినారాయణ,బీసీ ప్రచార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సంపంగి గోవర్ధన్, నాయకులు ఏసు రత్నం, అన్వర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం తలుపుల మండలం సిద్దుగురిపల్లి గ్రామంలో చర్చి అభివృద్ధికి రూ 10వేలను అందజేశారు.

నేరాలు ఘోరాలు

కారు బోల్తా

అమరాపురం : మండల పరిధిలోని వలస గేట్ సమీపంలో మంగళవారం కారు బోల్తాపడింది. మండల కేంద్రంలో వివిధ డ్రిప్పు మోటారు తదితర పరికరాల ఆర్డర్ కోసం అనంతపురం నుండి అమరాపురానికి కొందరు కారులో వచ్చారు. వీరు తిరిగి అనంతపురానికి తిరిగి వెళుతుండగా వలస గేటు వద్ద కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇరువురికి స్వల్ప గాయాలు అయ్యాయి.

కల్తీమద్యం అమ్మకాలను అరికట్టాలి

పెనుకొండ : బ్లాక్ మార్కెట్ అమ్మకాలు, కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలని తెలుగు మహిళలు డిమాండ్ చేశారు. మంగళవారం పెనుకొండ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కె. కార్తీక్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ మన రాష్ట్రంలో మద్యం సేవించడం వల్ల కలిగే దుర్వినియోగ పరిణామాలు, ప్రధాన ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబ సంబంధాలను దెబ్బతింటాయని తెలిపారు.కల్తీ మద్యం కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు. పేద కుటుంబాలకు మూడు పూటల భోజనం అందించడానికి మహిళలు ప్రతిరోజూ కష్టపడుతున్నారని,కానీ వ్యసనం కారణంగా, మహిళల భర్తలు సంపాదన అంతా మద్యానికి ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి హామీ మేరకు వీలైనంత త్వరగా మద్యపాన నిషేధం విధించాలని కోరుతున్నామన్నారు.

నిందితులపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి

బుక్కపట్నం : ఈనెల 1వ తేదీన పుట్టపర్తి లోనిసత్యమ్మ స్వామి దేవాలయం వద్ద జరిగిన ఘర్షణలో తనపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేశారని వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలుగు యువత నియోజవర్గ ఉపాధ్యక్షుడు సుధీర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. తనపై ఎమ్మెల్యే అనుచరులు దాడి చేసి గాయపరిచారని వారిపైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎస్పీని కోరానని తెలిపారు. వెంటనే నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని లేని పక్షంలో దళిత సంఘాలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

యానిమేటర్ అవినీతిపై విచారణ

గుడిబండ : మండల పరిధిలోని పిసి.గిరి గ్రామంలో మహిళ సంఘాలను మోసం చేసిన యానిమేటర్ అవినీతిపై అధికారులు విచారణ చేపట్టారు. గ్రామైక్య సంఘం 14 చిన్న సంఘాలకు ప్రభుత్వం నుంచి మంజూరైన డబ్బులను తన కుటుంబ సభ్యులు, తన బంధువుల పేరిట బినామీ పేర్లు పెట్టి మూడేళ్ల కాలంలో దాదాపు13 లక్షల వరకు అవినీతికి పాల్పడినట్టు మహిళా సంఘ సభ్యులు వివిధ శాఖ అధికారులకు గుడిబండ పోలీసులకు ఫిర్యాదు చేఆరు. ఈ విషయంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెలుగు అధికారులు పి.సి.గిరి గ్రామాన్ని సందర్శించి మహిళా సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించి విచారణ జరిపారు. ఈ విచారణ మరో రెండు మూడు రోజుల్లో కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.No.484/2019
Between:
జె.త్రిమూర్తి S/o గంగులప్ప, working as S.G. Teacher, MPP School, సున్నపుగుట్ట తాండ, కదిరి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాది
And
కె.రాజేష్ Father name not known, Working as Assistant Engineer, RWS & Sanitation, O.D. Chervu Mandal, Sri Sathaya Sai Dist. ...ప్రతివాది
పై దావాలో ప్రతివాదికి దావా సమను
పై దావాలో వాది జె.త్రిమూర్తి వేసిన దావాలో ప్రతివాది అయిన కె.రాజేష్ అను నీ పైనా తనకు రావలసిన ప్రాంసరీ బాకీ వసూలు నిమిత్తము ఘనమైన కోర్టుయందు దావా వేసియున్నాడు. పై దావాను ఘనమైన కోర్టువారు 28-04-2023 వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున నీవు 28-04-2023 వ తేదీన ఉదయం 10.30 గం॥లకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలయును లేనిచో ఘనమైన కోర్టువారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది:28-04-2023.
బి.రామమోహన్ రెడ్డి, బి.ఏ., బి.ఎల్.,
వాదిపరం న్యాయవాది, కదిరి, సెల్:7013489528.

పెనుకొండ నగర పంచాయతీ, శ్రీ సత్యసాయి జిల్లా
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
టెండరు నోటీసు నెం.43/PKD/GGMP/2022-23, Dated:14-04-2023

పని పేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తం
1.GGMP	08 నెం.	రూ.27.53 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్ లోడింగ్ ప్రారంభ తేది :12-04-2023
ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్ లోడింగ్ చివరి తేది :20-04-2023
బిడ్ తెరిచే తేది :20-04-2023
తదుపరి వివరములకు www.tender.apeprocurement.gov.in "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా: కమీషనర్, పెనుకొండ నగర పంచాయతీ, ఫోన్:9110510070.
సం/- ఎస్.వంశీ కృష్ణ భార్గవ
కమిషనర్
పెనుకొండ నగర పంచాయతీ

ఆదర్శనీయుడు జ్యోతిరావు పూలే

హిందూపురం పూలే వి గ్రహానికి నాయకుల నివాళి

పెనుకొండలో పూలే చిత్రపటానికి నివాళి

మడకశిర రూరల్ : జ్యోతిరావుపూలే ఆదర్శనీయుడని పలువురు వక్తలు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని స్తానిక ఉపాధ్యాయులు ఆదినారాయణ దంపతులు మంగళవారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలను ఈ దంపతులు చేపడుతుండటంపై స్థానికులు అభినందిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం పట్టణంలోని అమరాపురం బస్టాండ్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఉపాధ్యాయులతో కలిసి ఆదినారాయణ దంపతులు ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రతి సంవత్సరం మాదిరిగానే అమిదాలగొంది గ్రామ సమీపంలోనిశ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ఆదినారాయణ మాలతి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తిప్పేస్వామి నాగవర్దన్ ముర్తి తదితరులు పాల్గొన్నారు

కదిరి అర్బన్ : స్థానిక పూలే సర్కిల్ నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నిర్వహించిన పూలే జయంతి ఉత్సవాలలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడినవర్గాల హక్కుల సాధన కోసం జ్యోతిరావుపూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్‌ఉమర్ ఫరూక్, వైస్ ఛైర్మన్లు జయశంకర్ రెడ్డి, సునీల్, ఎంపిపి గీతా రామ్మోహన్ రెడ్డి, వైసిపి నాయకులు పొగాకు రాంచంద్ర, మండల కన్వీనర్ నాగలూరు బాబు, టౌన్ కన్వీనర్ శ్రీరాములు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రవిశంకర్, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మునిమడుగు వెంకటరాముడు, జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ చౌదరి, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి పాలడుగు చంద్ర, జిల్లా ఆఫీసు సెక్రటరీ సాయి ప్రసాద్, అంగన్వాడీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి, ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అత్తర్ ఖదీర్, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, మండల ఉపాధ్యక్షులు బోయ నాగరాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర అంటరానితనాన్ని , అసమానతలను ఎండగట్టిన తొలి తరం సాంఘిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు బూతన్న అన్నారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో పట్టణం లోని అమరాపురం బస్టాండు నందు గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాలింగప్ప, మూడ్ల గిరియప్ప ,ఉపాధ్యక్షులు వై.జోగప్ప, అధ్యక్షులు నరశింహప్ప, దత్తాత్రేయ, ఓబన్న, దేవరాజు, శివన్న, గంగులప్ప, పవన్ కుమార్, సురేష్, నాగరాజు, శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, రామాంజప్ప తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య తెలిపారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, అధ్యాపకులు వెంకటేశ్వర ప్రసాద్, ఆదినారాయణ, చంద్రమోహన్, ఓబయ్య, నాగేంద్ర, వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని స్థానిక శివాలయం వీధిలో బిసి హక్కుల పోరాట సమితి పుట్టపర్తి నియోజకవర్గ అధ్యక్షులు షబ్బీర్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహంతుల్లా,వెంకటరమణప్ప, అక్కులప్ప, బాబా,దొడెప్ప, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండకమర్ల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘనాయకులు గౌస్ లాజమ్, ఉపాధ్యాయులు రామకృష్ణ, నాగరాజు, వెంకట చలమయ్య, చంద్రకళ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఆదర్శ నీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని టిడిపి నాయకులు పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని ఇందిరా గాంధీ సర్కిల్ వద్ద టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోపూరి చంద్రశేఖర్ , పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, నల్లచెరువు కన్వీనర్ రాజశేఖర్, బీసీ సెల్ అధ్యక్షులు నాగప్ప, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు విశ్వనాథ్, బిఎస్ఎన్ఎల్ భాస్కర, ఖాదర్ బాషా, శేషు, మందాల గోపాల్ రాజేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : ఆదర్శనీయుడు జ్యోతిరావ్‌పూలే అని మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల వారు మంగళవారం పట్టణంలోని సూగూరూ అంజినేయ ఆలయ సమీపం వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. వైసిపి ఆధ్వర్యంలో పలు సచివాలయాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు లోకేష్, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. టిడిపి ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికాలక్ష్మినారాయణ, పట్టణ అధ్యక్షుడు రమేష్ కుమార్, సీనియర్ నాయకులు అమర్నాథ్, బేవినహళ్లి ఆనంద్, మాజీ సర్పంచి రాము, కౌన్సిలర్ రాఘవేంద్ర, మైనార్టీ, తెలుగు యువత, తెలుగు మహిళా అధ్యక్షులు హిదాయత్, సురేష్ నాయక్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.